# ఉత్తమ పౌరులుగా ఎదగాలి




**జమ్మికుంట, వేదన్యూస్:**

జమ్మికుంట పట్టణంలోని గ్రంథాలయాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. గ్రంథాలయ పాలకురాలు అధ్యాపకులకు విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పుస్తకాన్ని నేస్తంగా చేసుకొని చదివితే ప్రతిఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, కళాశాలలో ఉన్నటువంటి పుస్తకాలనే కాకుండా గ్రంథాలయాన్ని కూడా ఉపయోగించుకోవాలన్నారు. తల్లితండ్రుల ఆశలు నెరవేర్చాలని విద్యార్థులను కోరారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కోగాని మంచి పుస్తకం కొనుక్కో అన్న విధంగా మంచి పుస్తకం ఎప్పుడు కూడా మంచే చేస్తుందని, తలవంచి పుస్తకం చదివితే తలెత్తుకునేలా చేస్తుందన్నారు. చదువు మనిషికి మూడవ కన్ను అని బాగా చదువుకొని విజ్ఞానవంతులై ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకురాల్లు విద్యార్థులు పాల్గొన్నారు.